# పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలి



మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

- రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి
- సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అన్నదాతలకు సేవ చేస్తూనే ఉంటా
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

నర్సంపేట, అక్టోబర్ 8: రైతులు, వ్యాపారులను కలుపుకొని మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ పొన్నం మొగిలి, వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, డైరెక్టర్లు పెరుమాండ్ల ప్రభాకర్‌రెడ్డి, మాదాసి కుమారస్వామి, తోటకూరి రాజు, వాసం కరుణ, వల్లాల కరుణాకర్, రామారావు, బోడ కల్పన, షరీఫ్, జెరిపోతుల వెంకటేశ్వర్లు, పెండెం వెంకటేశ్వర్లు ఆదివారం పెద్ది సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమంలో కష్టపడి పని చేసిన వారికి అధిష్ఠానం న్యాయం చేస్తున్నదనడానికి మార్కెట్ కమిటీ చైర్మన్ నియామకమే ఉదాహరణ అన్నారు. నియోజకవర్గంలో అధిక శాతం రైతులు ఉన్నారని, పంటలు పండించడంలో, వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించడంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పాలకవర్గం చూడాలన్నారు. ప్రజల అండదండలు, సీఎం కేసీఆర్ ఆశీస్సులు ఉన్నంత వరకూ తాను నర్సంపేట నియోజకవర్గ రైతులకు సేవ చేస్తూనే ఉంటానన్నారు. రాష్ట్రంలో ఎక్కాడా లేని విధంగా డివిజన్‌లో 50 వేల మంది రైతులకు పంట నష్టపరిహారం చెక్కులు అందించామన్నారు. అంతేకాకుండా రూ. 75 కోట్ల విలువైన సబ్సిడీ యంత్రాలను తీసుకొచ్చి, నర్సంపేటలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, రైతుబంధు సమితి రాష్ట్ర బాధ్యుడు రాయిడి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, నాయకులు గోగుల రానాప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ప్రసాద్‌రావు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు పాల్గొన్నారు.

### పెద్దిని కలిసిన యూత్ కన్వీనర్లు

బీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్లుగా నియమితులైన గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, శానబోయిన రాజ్‌కుమార్, చెన్నారావుపేట మండల ఇన్‌చార్జి కంది కృష్ణ చైతన్యరెడ్డి మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పెద్దిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం సైనికుల్లా కృషి చేస్తామన్నారు.

### ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు

నర్సంపేటరూరల్: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. దాసరిపల్లికి చెందిన పార్టీ గ్రామ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు డాక్టర్ వల్లాల కరుణాకర్‌గౌడ్‌ను నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమించడంపై మండల, గ్రామ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు నాయకులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే పెద్దిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సంకటి గణపతిరెడ్డి, దాసరి బుచ్చిరెడ్డి, రాజిరెడ్డి, సాంబరెడ్డి, వెంకటేశ్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

### వైస్ చైర్మన్‌కు సన్మానం

నల్లబెల్లి: నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నియమితులైన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాలెపు రాజేశ్వర్‌రావుతోపాటు డైరెక్టర్ మోర్తాల రామారావును జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపీపీలు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, సర్పంచ్‌లు నానెబోయిన రాజారాం, అమరేందర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి ఇంగ్లి శివాజీ, మోహన్‌రెడ్డి, నగేశ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నర్సంపేట నియోజకవర్గ యూత్ కన్వీనర్లు



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

## బీఆర్ఎస్‌తోనే తండాల అభివృద్ధి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 8: బీఆర్ఎస్ సర్కారుతోనే మారుమూల గ్రామాలు, తండాలు అన్ని విధాలా అభివృద్ధి చెందుతున్నాయని పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, గురిజాల క్లస్టర్ ఇన్‌చార్జిలు కోమాండ్ల గోపాల్‌రెడ్డి, మోతె పద్మనాభరెడ్డి అన్నారు. గురిజాలలో సీసీరోడ్ల నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. గ్రామంలో వందశాతం సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ. 1.20 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. త్వరగా పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొడిశాల మమత-సదానందంగౌడ్, ఎంపీటీసీ బండారు శ్రీలత-రమేశ్, న్యాయవాది మోటూరి రవి, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, గ్రామ అధ్యక్షుడు నర్సింగం, నాయకులు అల్లి రాజ్‌కుమార్, ప్రకాశ్, సాంబయ్య, రమేశ్, రాజు, రాజమల్లు, రవీందర్ పాల్గొన్నారు.



బస్సును ప్రారంభిస్తున్న దుర్గేశ్‌గౌడ్

## హైదరాబాద్‌కు తరలిన ఫొటోగ్రాఫర్లు

నర్సంపేట, అక్టోబర్ 8: హైదరాబాద్‌లో జరుగుతున్న ఫొటో ఎక్స్‌పో కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం నర్సంపేట అధ్యక్షుడు గిరిగాని దుర్గేశ్‌గౌడ్ సూచించారు. పట్టణంలోని ఆర్ అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద జెండా ఊపి ఫొటోగ్రాఫర్ల హైదరాబాద్ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవిదేశాల నుంచి వచ్చే ఫొటోగ్రాఫర్లు మన దేశంలోని జిల్లా, మండల, గ్రామస్థాయి ఫొటో, వీడియో గ్రాఫర్లకు ఛాయాచిత్ర పరిజ్ఞానాన్ని క్లుప్తంగా వివరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్, సోమేశ్వర్, అమర్, సంతోష్‌గౌడ్, సురేశ్, శంకర్, జావిద్ పాల్గొన్నారు.

## నేడు 3 హెల్త్ సబ్ సెంటర్ల ప్రారంభం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 8: నర్సంపేట మండలానికి 13 హెల్త్ సబ్ సెంటర్లు మంజూరు కాగా, ఒక్కో భవనానికి రూ. 20 లక్షలు కేటాయించారు. ఇటుకాలపల్లి, ముగ్దుంపురంలోని హెల్త్ సబ్ సెంటర్లు ఇప్పటికే ప్రారంభోత్సవాలు పూర్తి చేసుకున్నాయి. సోమవారం మాదన్నపేట, లక్నేపల్లి, మహేశ్వరం హెల్త్ సబ్ సెంటర్లను ఎమ్మెల్యే పెద్ది ప్రారంభించనున్నారు.

### ఆరోగ్య కేంద్రాల్లో అనేక సౌకర్యాలు..

ప్రతి హెల్త్ సబ్ సెంటర్‌లో రోగులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు కల్పించారు. ల్యాబ్, హాల్, వార్డు, నర్సు రూమ్ కలిపి 4 ప్రత్యేక గదులు, మహిళలు, పురుషులకు వేర్వేరుగా రెండు మరుగుదొడ్లు నిర్మించారు. విశాలమైన గదుల్లో వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించనున్నారు. సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది ప్రతి మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. బీపీ, షుగర్, థైరాయిడ్, టీబీ వైద్య పరీక్షలు కూడా చేస్తున్నారు. యోగా, సైక్లింగ్ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు.

### ప్రెస్‌క్లబ్ భవనానికి శంకుస్థాపన

నల్లబెల్లి, అక్టోబర్ 8: మండలకేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి సర్పంచ్ నానెబోయిన రాజారాం ఆదివారం భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 లక్షల నిధులు మంజూరు చేసింది. అలాగే, మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో సుమారు రూ. 2 కోట్ల నిధులతో కమ్యూనిటీ హాళ్లు, జీపీ భవనాలు, మహిళా సంఘాల భవనాలకు ఎంపీపీ ఊడుగుల సునీత ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, నాయకులు బొడిగె సమ్మయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, నాయకులు పాండవుల రాంబాబు, ఎండీ నన్నెసాహెబ్, సారయ్య, ప్రకాశం పాల్గొన్నారు.

### డెంగీతో విద్యార్థిని మృతి



లావణ్య(ఫైల్)

చెన్నారావుపేట, అక్టోబర్ 8: డెంగీతో విద్యార్థిని మృతి చెందిన ఘటన ధర్మతండా పరిధిలోని ఎర్రగడ్డతండాలో ఆదివారం జరిగింది. బంధువుల కథనం ప్రకారం.. ఎర్రగడ్డతండాకు చెందిన భూక్యా హరి-సరోజ దంపతుల కుమార్తె లావణ్య(15) పాపయ్యపేటలోని ఓ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. బాలిక వారం రోజుల నుంచి తీవ్ర జ్వరంతో బాధపడుతున్నది. తల్లిదండ్రులు విద్యార్థినికి స్థానికంగా చికిత్స అందించారు. డెంగీ లక్షణాలు ఉండడంతో శనివారం వరంగల్‌లోని ఓ ప్రైవేటు దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ ఆదివారం లావణ్య మృతి చెందినట్లు తెలిపారు.

### మృతుల కుటుంబాలకు పరామర్శ

చెన్నారావుపేట, అక్టోబర్ 8: చెన్నారావుపేట జీపీలో పంపు ఆపరేటర్‌గా పని చేసిన దోని నారాయణ, బీసీకాలనీకి చెందిన వజ్జంతి స్వామి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, బీఆర్ఎస్ నాయకులు రాంరెడ్డి, శ్రీనివాస్, కంది కృష్ణచైతన్యరెడ్డి, ఉపేందర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న యువకుడు




మహిళకు నగదు అందజేస్తున్న రమేశ్

ఖానాపురం, అక్టోబర్ 8: తనకు దొరికిన డబ్బులను పోలీసులకు అప్పగించి ఓ యువకుడు నిజాయితీ చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే.. మండలకేంద్రానికి చెందిన మేడిద హేమలత ఓ మినీ బ్యాంక్ వద్ద రూ. 20 వేలు డ్రా చేసుకుని బ్యాగులో వేసుకొని ఇంటికి వెళ్తున్నది. మార్గమధ్యంలో సంచిలో నుంచి రూ. 20 వేలు కిందడిపోయాయి. అటుగా వెళ్తున్న మండలకేంద్రానికి చెందిన ముడుసు రమేశ్‌కు డబ్బులతో పాటు బ్యాంకు స్లిప్ దొరికింది. వాటిని తీసుకొని నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి అప్పగించాడు. పోలీసులు బ్యాంక్ స్లిప్ ఆధారంగా విచారణ చేయగా మేడిద హేమలత ఖాతాగా గుర్తించారు. ఆమెను స్టేషన్‌కు పిలిపించి రమేశ్ చేతులమీదుగా అప్పగించారు. నిజాయితీ చాటుకున్న రమేశ్‌ను పోలీసులు అభినందించగా, హేమలత కృతజ్ఞతలు తెలిపింది.

## బాధిత కుటుంబ సభ్యులకు పెద్ది స్వప్న పరామర్శ

నెక్కొండ, అక్టోబర్ 8: నెక్కొండకు చెందిన రిటైర్డ్ లైన్‌మెన్ బోనాల సమ్మయ్య కుమారుడు విఠల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆదివారం పరామర్శించారు. అలాగే, రెడ్లవాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్‌యాదవ్ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను పెద్ది స్వప్న పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె వెంట ఎంపీపీ జాటోత్ రమేశ్, నెక్కొండ, రెడ్లవాడ సొసైటీల చైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, మాజీ ఎంపీపీ ఆవుల చంద్రయ్య, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్‌యాదవ్, రెడ్లవాడ సర్పంచ్ రావుల శ్రీలతా ప్రసాద్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, నాయకులు వీరభద్రయ్య, సత్యం, వెంకటనారాయణ, సంతోష్ పాల్గొన్నారు.



విఠల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పెద్ది స్వప్న



వెంకటేశ్వర్లను సన్మానిస్తున్న నాయకులు

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

ఖానాపురం, అక్టోబర్ 8: కొత్తూరుకు చెందిన జెరిపోతుల వెంకటేశ్వర్లు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియామకం కాగా, ఆదివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కెట్ అభివృద్ధికి, రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, ఉపేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు ప్రవీణ్, కవిత, మండల కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, దాసరి రమేశ్, కొలిశెట్టి పూర్ణచందర్‌రావు, శైలజ, జయ, వెన్ను పూర్ణచందర్, వీరపాక స్వామి, నాగార్జునరెడ్డి, పోశెట్టి పాల్గొన్నారు.